# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

సోమవారం । 6 । మే । 2024 పేజీలు: 7


## ఎన్నికల శిక్షణకు తప్పని సరిగా హాజరు కావాలి

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు**




సూర్యాపేట కలెక్టరేట్,మే 05(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లాలో లోక్ సభా ఎన్నికల నేపథ్యంలో ఇచ్చే ఎన్నికల శిక్షణకు హాజరు కాని సిబ్బంది చివరి అవకాశంగా తప్పక హాజరు కావాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఒక ప్రకటనలో తెలిపారు.లోక్ సభా ఎన్నికల నేపథ్యంలో ఇప్పటివరకు ఇచ్చినటువంటి శిక్షణలకు హాజరు కానీ 40 మంది సిబ్బందికి మరోసారి చివరి అవకాశంగా తేదీ.7.5.2024 ఉదయం 10.00 గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల నిర్వహణ పై ఇచ్చే శిక్షణకు తప్పక హాజరు కావాలని తెలియచేస్తూ లేనియెడల ఎన్నికల నిబంధనల మేరకు అట్టి సిబ్బందిని సస్పెండ్ చేయుటకు తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# మునుగోడు గడ్డ.. పోరాటాల అడ్డ

**కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కేసీఆర్ కుటుంబమే బాగుపడింది.**

**కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు జైలుకు వెళ్లక తప్పదు.**

**బూతు కమిటీ విస్తృత సమావేశంలో : ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి**



చౌటుప్పల్ మే 5( ప్రజా జ్యోతి ) మునుగోడు గడ్డ పోరాటాల అడ్డ అని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లక్కారం లో గల ఎస్ ఎం ఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన చౌటుప్పల్ పట్టణ, మండల బూత్ స్థాయి కార్యకర్త సమావేశం లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కేసీఆర్ కుటుంబమే బాగుపడిందని, లక్షల కోట్ల అప్పులు చేసి కాళేశ్వరాన్ని కమిషన్లకే పరిమితం చేశాడని ఆరోపించారు.కేసీఆర్ కుటుంబం చేసిన పాపాలకు, ఫోన్ ట్యాపింగ్ కేసు లో కెటిఆర్ తోపాటు జగదీశ్వర్ రెడ్డికి 10 ఏళ్ల జైలు శిక్ష తప్పదన్నారు.గత పదేళ్లలో కేసీఆర్ ఒక్క ఉద్యోగం ఇవ్వలేదని మండిపడ్డారు.చామల కిరణ్ కుమార్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే ..మిగతా 2లో



## బిజెపి దళిత వ్యతిరేక పార్టీ

**దళిత బంధు పేరుతో దగా చేసిన బిఆర్ఎస్ పార్టీ**

**ఎస్సీ వర్గీకరణ పార్టీ హామీ వట్టిదే**

**సామాజిక సమతుల్యత కాంగ్రెస్ తో నే సాధ్యం**

**నియోజకవర్గ మాదిగల అభివృద్ధి, సంక్షేమం నా బాధ్యత**

**తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్**

తుంగతుర్తి మే 5 ( ప్రజా జ్యోతి) : దళిత వ్యతిరేక పార్టీ బిజెపి అయితే, పదేళ్లు అధికారంలో ఉండి దళిత బంధు పేరుతో యావత్ దళిత జాతిని దగా చేసింది బిఆర్ఎస్ పార్టీని మందుల సామెల్ మండిపడ్డారు. తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన పలువురు బీఆర్ఎస్,బిజెపి పార్టీలకు రాజీనామా చేసి ఆదివారం ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత మొదటిసారి ఎస్సీ కాలనీకి వచ్చిన సందర్భంగా కాలనీ మహిళలు, నాయకులు బోనాలు, డప్పు చప్పులతో పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితులను మోసం చేసిన బిజెపి పార్టీని దళితులు నమ్మే పరిస్థితులలో లేరని తెలియజేస్తూ వర్గీకరణ చేస్తానని బిజెపి ఇచ్చిన హామీ వట్టిదేనని చిత్తశుద్ధి ఉంటే గత పదేండ్లలో ఎందుకు ..మిగతా 2లో



భువనగిరి పార్లమెంటులో...

## వార్ వన్సైడే

**భువనగిరిలో బిజెపి, బిఆర్ఎస్ లు పోటీలోనే లేవు**

**కార్యకర్తలు లేనిదే నేను లేను**

**భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

2

## భువనగిరి ఖిలాపై గులాబీ జెండా ఎగరడం ఖాయం

**బిజెపి కాంగ్రెస్ బురిడీ మాటలతో ప్రజలను మోసం**

**ప్రజల పక్షాన నిలబడింది ఒక కేసీఆర్ మాత్రమే**

**మాజీ ఎమ్మెల్యే పైళ్ల మంచి మనసున్న నాయకుడు**

**భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్**

**కారుకు ఓటేసి మల్లేశన్నాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి**

**బిఆరెస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి**

**మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి**



2

## బిజెపి దళిత వ్యతిరేక పార్టీ

మొదటి పేజీ తరువాయి...

చేయలేదని ప్రశ్నించారు. దశాబ్దాలుగా సామాజిక న్యాయాన్ని పాటిస్తున్న దళితుల పార్టీ కాంగ్రెస్ అన్నారు. గతంలో ఇందిరమ్మ ఇళ్లను దళితులకు ఇచ్చి అక్కును చేర్చుకున్న పార్టీ కాంగ్రెస్ అని దళిత సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమని పేర్కొన్నారు. కొంతమంది స్వార్థ రాజకీయ నాయకులు, దళిత సంఘాల నాయకులు పార్టీపై చేస్తున్న వ్యతిరేక ప్రచారాన్ని ధీటుగా ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్క దళిత సోదరుడు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలన్నారు. ఈ గ్రామ ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంతో ఈ కాలనీకి త్రాగునీరు రావడమే గగనమైందని ఇకనుండి ఈ కాలనీలో ఎలాంటి అభివృద్ధి పనులు కావాలన్నా నా వద్దకు వచ్చి నాకు తెలియపరచాలని కోరారు. నేను మీ జాతి బిడ్డను, ఈ గూడెం అంతా నా బలగమే కావున నా జాతీ అభివృద్ధికి ప్రభుత్వ సహకారంతో కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మహిళా జిల్లా కమిటీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ అభిషేక్ రెడ్డి,మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు తప్పట్ల శంకర్,జిల్లా నాయకులు కిషన్ రావు, రేతినేని శ్రీనివాస్ రావు, గుడ్ల వెంకన్న,ఓరుగంటి సత్యనారాయణ, మండల కమిటీ ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న, పట్టణ అధ్యక్షులు ఉప్పుల రాంబాబు, కొండరాజు, పెండెం యాదగిరి, గంగరాజు, జలంధర్ ,సునీల్, చిలుకల వెంకన్న, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మునుగోడు గడ్డ.. పోరాటాల అడ్డ

మొదటి పేజీ తరువాయి...

కేంద్రం నుండి అధిక నిధులు తీసుకువచ్చి భువనగిరి, మునుగోడు నియోజకవర్గాలను అభివృద్ధి లో అగ్రగామిగా నిలుపుతామని పేర్కొన్నారు. కాంగ్రె స్ పేదల పార్టీ అని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో చౌటుప్పల్ మండలం నుంచి అత్యధిక మెజారిటీ తీసుక రావాలని కోరారు. ఈ కార్యక్రమం లో పున్న కైలాష్ నేత మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, జడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, పబ్బు రాజు గౌడ్, ఆకుల ఇంద్ర సేన రెడ్డి, బోయ దేవేందర్, సూర్వి నరసింహ,ఉబ్బు వెంకట య్య, బోయ రాంచంద్రం, సురుగు రాజమ్మ,చిట్టెంపల్లి శ్రీనివాస్,చెన్నగోని అంజయ్య గౌడ్,కౌన్సిలర్ బండ మిది మల్లేష్,కొరగోని లింగ స్వామి,బాబా షరీఫ్,నాయకులు పల్చం సత్యం, బక్క శ్రీనాద్, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, మొగుదల రమేష్ గౌడ్,సిద్దిపేట శేఖర్ రెడ్డి, గుర్రం కొండల్,మాల్కాపురం నరసింహా, జక్క సుధాకర్ రెడ్డి,బొమ్మ మైసయ్య, సురుగు మల్లేష్, దాచేపల్లి మనోహర్ గుప్తా,బొమ్మ రాములు, రసాల జంగయ్య, పందుల నగేష్ పన్నాల రాజు రెడ్డి ఎర్రగుంట వెంకటేష్, మాచర్ల సంతోష్ కుమార్, బొమ్మ మహేష్,జెల్లా వెంకటేష్, ఎర్ర గుంట నరసింహా, గుర్రం మోహన్ రెడ్డి, ఎర్రగుంట సర్వయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి పార్లమెంటులో... వార్ వన్‌సైడే

**భువనగిరిలో బిజెపి, బిఆర్ఎస్ లు పోటీలోనే లేవు**
**కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ ఏ ప్లస్ గ్రేడ్ తో గెలుపు**
**కార్యకర్తలు లేనిదే నేను లేను**
**ఇకనుంచి బూత్ కమిటీ సభ్యులతోనూ మాట్లాడతా**
**ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలో చేరడం సరైనది కాదు**
**కానీ... నేడది సాధారణమైపోయింది**
**నాయకులు ప్రజల సేవ కోసం పని చేయాలి**
**అడ్డదారి సంపాదన కోసం కాదు**
**భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**



సంస్థాన్ నారాయణపురం, మే 05, (ప్రజాజ్యోతి) : భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో వార్ వన్ సైడే... అని కాంగ్రెస్ పార్లమెంట్ ఇంచార్జ్, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. భువనగిరిలో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి పరీక్ష ఫలితాల్లో లాగా ఏ ప్లస్ గ్రేడ్ తో విజయం సాధిస్తారని రాజగోపాల్ రెడ్డి అన్నారు. అసలు కాంగ్రెస్ పార్టీకి బిజెపి, బిఆర్ఎస్ లు పోటీ ఇచ్చే పరిస్థితులలో కూడా లేవన్నారు. ఆదివారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో మునుగోడు లోనే అత్యధిక మెజారిటీని సాధించాలని సూచించారు. భువనగిరి అభ్యర్థి గెలుపు ను తన గెలుపుగా భావించి కార్యకర్తలు పని చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే మూల స్తంభాలన్నారు. కార్యకర్తలు లేనిదే తానులేనని, గెలుపు లేదని అన్నారు. ఇకనుంచి ప్రతి బూత్ కమిటీ లోని సభ్యులందరితో తాను వ్యక్తిగతంగా పరిచయాలు పెంచుకొని మాట్లాడుతానని వివరించారు. గతంలో తాను ఎవరిని గుర్తు పట్టలేరని, ఎప్పుడూ కొందరి ని మాత్రమే గుర్తించి మాట్లాడుతానని అపవాదు ఉందన్నారు. ఈ విషయాలన్నీ తన దృష్టికి వచ్చాయని అలాంటి పొరపాటు మళ్ళీ జరగదు అన్నారు. ఈ ఎన్నికల్లో ఏ బూతులో ఎక్కువ ఓట్లు సాధిస్తారో వారిని తాను క్యాంప్ ఆఫీసులో సన్మానిస్తానని వివరించారు. ఇతర పార్టీలలో గెలిచినవారు, నాయకులు కార్యకర్తలు కొందరు కాంగ్రెస్ పార్టీలో చేరుకున్నారని తెలిపారు. వేరే పార్టీలో గెలిచి ఆ పదవులతో కాంగ్రెస్లో చేరడం సరి అయింది కాదన్నారు. కానీ నేడది సాధారణమైపోయిందని వివరించారు. రాజకీయ నాయకులు ప్రజా సేవ కోసమే పదవులు పొంది పనిచేయాలన్నారు. కానీ కొందరు అడ్డదారిలో సంపాదించడం కోసం పదవులను పొందుతున్నారని, ఇది సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన కొత్తవారు పాతవారు కలిసి పనిచేయాలన్నారు. ఎవరు కాంగ్రెస్ పార్టీలో చేరినా, భవిష్యత్తులో ఎవరి ప్రాధాన్యత వారికే ఇస్తానని హామీ ఇచ్చారు. కొత్తవారు వచ్చినంత మాత్రాన పాత నాయకులు కార్యకర్తలు భయపడాల్సిన పని లేదన్నారు. ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపును తన భుజస్కందాల పై పెట్టారన్నారు. భువనగిరి పార్లమెంటు పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ సమావేశాలలో అక్కడి కార్యకర్తలు ఉత్సాహంగా పనిచేస్తున్నారన్నారు. పలు నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీలో తల సమక్షంలో చేరడానికి వివరించారు. ఇక్కడ పాత కొత్త పేరుతో వేరువేరుగా ఉండవద్దని తెలిపారు. మునుగోడు లో మనమంతా ఏకమై పనిచేయాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ పథకాలను వివరించాలని ఓట్లు వేయించాలని సూచించారు. ఎన్నికల తర్వాత మునుగోడు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని హామీని ఇచ్చారు. ముఖ్యంగా సాగునీరు, పరిశ్రమలు, రోడ్లు, రాచకొండలోని భూ సమస్యల పరిష్కారం వంటి వాటిని పరిష్కరిస్తానని వివరిస్తూ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సమావేశంలో టిపిసిసి కార్యదర్శి పున్న కైలాస నేత, ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, జడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేశం, మాజీ ఎంపీపీ వి బుజ్జి నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏపూరి సతీష్, నాయకులు వంగూరి సత్తయ్య యాదవ్, మన్నె నర్సిరెడ్డి, మందుగుల బాలకృష్ణ, కరెంటోతు బిక్షపతి నాయక్, ఉప్పల లింగస్వామి, అక్బర్ ఆలీ, కొండ్రెడ్డి నరసింహ, జక్కడి చంద్రారెడ్డి, కత్తుల లక్ష్మయ్య, దోనూరు జైపాల్ రెడ్డి, కుక్కల నరసింహ, పర్సన బోయిన నరసింహ, గణం అంజయ్య, బాలు నాయక్, రమేష్ నాయక్, గుత్తా శేఖర్ రెడ్డి, భద్రబోయిన జంగయ్య, రఘు, పగిళ్ల శేఖర్, శ్రీను నాయక్, కాట్రోత్ రవీందర్, సుర్కంటి జనార్ధన్ రెడ్డి, మునగాల రమణారెడ్డి, అంతటి ధనరాజ్ గౌడ్, చిలువేరు కృష్ణ, చిలువేరు జున్ను, ఉప్పల నాగరాజు,భువనగిరి పార్లమెంటులో...



# భువనగిరి ఖిలాపై గులాబీ జెండా ఎగరడం ఖాయం

**బిజెపి కాంగ్రెస్ బురిడీ మాటలతో ప్రజలను మోసం**
**రేవంత్ మోడీలు కలిసి ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారు**
**ప్రజల పక్షాన నిలబడింది ఒక కేసీఆర్ మాత్రమే**
**మాజీ ఎమ్మెల్యే పైళ్ల మంచి మనసున్న నాయకుడు**
**భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్**
**కారుకు ఓటేసి మల్లేశన్నాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి**
**బిఅరెస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి**
**కాంగ్రెస్ వైఫల్యాలను కార్యకర్తలు గడపగడపకు తీసుకెళ్లాలి**
**మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి**



భూదాన్ పోచంపల్లి, మే 05 (ప్రజాజ్యోతి) : పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి ఖిలాపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్ అన్నారు. ఆదివారం రోజున భూదాన్ పోచంపల్లి మండలంలోని పలు గ్రామాల్లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అలాగే పట్టణ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్ గెలుపుకై మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన భువనగిరి పార్లమెంట్ సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ కు పెరుగుతున్న ఆదరణతో బీఆర్ఎస్ పార్టీ గ్రాఫ్ పెరుగుతుందనే దురుద్దేశంతోనే కేసీఆర్ ప్రచారానికి నిషేధం విధించేలా కాంగ్రెస్ పార్టీ కుట్ర చేసిందన్నారు. కెసిఆర్ మొదలుపెట్టిన బస్సు యాత్రతో రేవంత్ రెడ్డికి వణుకుడు మొదలైందని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని బొంద పెడతానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్రానికి మోడీతో ఒరిగిందేమీ లేదని, చోటా బాయ్, బడా బాయ్ లు ఇద్దరూ ఒక్కటేనని, లోపాకార ఒప్పందంతోనే రెండు పార్టీలు కొన్నిచోట్ల పోటీ చేస్తున్నాయని విమర్శించారు. రేవంత్, మోడీలు కలిసి ప్రజా సమస్యలను పక్క దారి పట్టిస్తున్నారని, బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడింది ఒక్క కేసీఅర్ మాత్రమేనని ప్రజలు అనుకుంటున్నారని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ కుట్రలు ప్రజలకు అర్ధమైపోయిందని, కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఓట్లు దండుకోవడం కోసం అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. కార్యకర్తలు ఎవరు కూడా అధైర్యపడవద్దని అండగా కేసీఆర్, బీఆర్ఎస్ నాయకత్వం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో భువనగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్ జిల్లా నాయకులు కోట మల్లారెడ్డి వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్ వైస్ చైర్మన్ బత్క లింగస్వామి సింగిల్ విండో చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి బిఅరెస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి రావుల శేఖర్ రెడ్డి సామ రవీందర్ రెడ్డి పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేష్ ప్రధాన కార్యదర్శిలు చిలువేరు బాలనర్సింహ గునిగంటి మల్లేష్ గౌడ్ సీత శ్రావణ్ కౌన్సిలర్లు సర్పంచులు ఎంపిటీసీలు వార్డ్ కమిటీలు మహిళలు యువకులు పాల్గొన్నారు.



# బిజెపి పార్లమెంటు అభ్యర్థి ప్రజ్వల్ రేవణ్ ను వెంటనే అరెస్టు చేయాలి

**విలేకరులతో మాట్లాడుతున్న జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ.**



ఆలేరు, మే 5, (ప్రజాజ్యోతి): మహిళలపై అత్యాచారాలకు పాల్పడిన బిజెపి పార్లమెంటు అభ్యర్థి ప్రజ్వల్ రేవంత్ వెంటనే అరెస్టు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలాంబా, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి సునీత రావు గారి ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమాలలో భాగంగా ఆలేరు మండలం ఇక్కుర్తి గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ కర్ణాటకలోని హాసన్ నియోజకవర్గానికి చెందిన పార్లమెంటు సభ్యుడు ప్రజ్వల్ రేవణ్ణ ను సెక్స్ స్కాండల్ కి వ్యతిరేకంగా ఈరోజు ఆలేరు నియోజకవర్గంలోని ఇక్కుర్తి గ్రామంలో నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సెక్స్ కుంభకోణంలో కూరుకుపోయిన ప్రజ్వల్ రేవణ్ ను వెంటనే అరెస్టు చేయాలని, పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ నుండి తప్పించాలని అన్నారు. మహిళలను లైంగికంగా వేధించి మహిళల గౌరవాన్ని ఉల్లంగించడమే కాకుండా మహిళలను లైంగికంగా వేధిస్తున్న వీడియోలు ఫోటోలు ఈ మధ్యలో భారత దేశంలో చెక్కర్లు కొడుతున్నాయని, ఈ సంఘటనలో 300 మందికి కంటే ఎక్కువ మహిళా బాధితులు ఉన్నారన్నారు. బిజెపి ప్రధాని మోడీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే ఇలాంటి దుర్మార్గులను దోషులను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని అన్నారు. తండ్రి కొడుకుల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని మహిళా కాంగ్రెస్ తరపున డిమాండ్ చేస్తున్నామని, వారిపై చర్యలు తీసుకొని పక్షంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షురాలు ఝాన్సీ, పట్టణ అధ్యక్షురాలు పాము అనిత, సునంద, స్వప్న, శైలజ, భాగ్యమ్మ ఎంపిటిసి సిద్ధి లక్ష్మి, జి స్వప్న, శైలజ, జయమ్మ, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.



## ఇంటర్ స్టేట్ టాపర్ విద్యార్థినికి అభినందన సభ

కోదాడ టౌన్ మే 05 ( ప్రజా జ్యోతి): కోదాడ,మే 05::పట్టణ పరిధిలోనే 18వ వార్డు గణేష్ నగర్ ఐదో వీధికి చెందిన యలమర్తి ప్రహర్షిణి స్థానిక శ్రీవిద్య జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 470 మార్కులకు 466 మార్కులు సాధించి స్టేట్ టాపర్ గా నిలిచినందుకు ఐదో వీధి ప్రజలు ప్రహర్షిణి ని ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమానికి పెదనాటి నరసింహారావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా కనగాల రాధాకృష్ణ హాజరై విద్యార్థినిని అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డురాదని కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరినారు. పిల్లలకు వారి యొక్క చదివే వారికి గొప్ప గౌరవాన్ని తీసుకువస్తుందని ఆ గౌరవంతో పాటు తల్లిదండ్రుల యొక్క కలలను కూడా సహకారం చేసిన వారు అవుతారని అన్నారు. అనంతరం 5వ వీధి ప్రజలు ప్రహర్షిణి ని వారి తండ్రిని శాలువా,పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాతంగి ప్రభాకర్ రావు,మస్తాన్,దాస్,శ్రీనివాస్ రెడ్డి,రామకోటేశ్వరరావు, గురునాథం, విన్సెంట్,పొట్లూరి ప్రసాద్,నరేష్, హరిబాబు, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడలో బిజెపి ఇంటింటి ప్రచారం



కోదాడ టౌన్ మే 5 (ప్రజా జ్యోతి): పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా బిజెపి నల్లగొండ ఎంపీ అభ్యర్థి సైదిరెడ్డి గెలుపును కాంక్షిస్తూ పట్టణంలోని అన్ని వార్డులలో బిజెపి ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా కోదాడ పట్టణ ఎన్నికల ఇన్చార్జ్ ఓరుగంటి కిట్టు మాట్లాడుతూ... కల్లబొల్లి మాటలు చెప్పి ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని గద్దెనెక్కిన కాంగ్రెస్ చేసింది ఏమీ లేదన్నారు. రెండు లక్షల రుణమాఫీ రైతు బీమా మహిళలకు 2500, పంట బోనస్ 500 రూపాయలు ఇస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు, ప్రజలకు, మహిళలకు మొండి చేయి చూపించిందన్నారు. బిజెపి తెలంగాణలో 17 సీట్లు గెలవడం ఖాయమని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా నాలుగు వందల సీట్లు గెలిచి హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కనగల నారాయణ, నూనె సులోచన, బాలిశెట్టి కృష్ణయ్య, సతీష్, జనార్దన్ రావు ,ఏలేశ్వరావు, విశ్వనాథం ,వంశీ ,జయమ్మ, రవి ,పురుషోత్తం, రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు కృష్ణ నాయక్**

గరిడేపల్లి మే 05 (ప్రజా జ్యోతి): మే 13న జరబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి ని అత్యధిక మెజార్టీ తో గెలిపించి పార్లమెంట్ పంపిద్దామని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణా నాయక్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని కల్మల్ చెరువు గ్రామంలో మండల పార్టీ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీల వెంకటరమణారెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు ఏలూరు సత్యనారాయణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బచ్చలకూరి శ్రీను, గరిడేపల్లి పిఏసిఏస్ చైర్మన్ వీరం రెడ్డి శంభిరెడ్డి , మండల అధికార ప్రతినిధి రామ్ సైదులు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిడమర్తి అంజి,మండల నాయకులు కీత రామారావు, మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు మాశెట్టి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో ప్రచార హోరు-దూసుకెళ్తున్న గులాబీ దండు

తుంగతుర్తి మే 5 (ప్రజా జ్యోతి) : తుంగతుర్తి మండలంలో బీఆర్ఎస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుంది. భువనగిరి పార్లమెంటు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోరుతూ మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో ఆదివారం మండల పరిధిలోని గానుగబండ, తూర్పు గూడెం, కరివిరాల, కొత్తగూడెం, గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కామ మల్లేష్ కు మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేయాలని బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తేనే తెలంగాణకు న్యాయం జరుగుతుందని ప్రజలకు వివరించారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్, తునికి సాయిలు, మల్యాల రాములు, యాకు నాయక్, కడారి దాసు, మట్టిపల్లి వెంకట్, గుడిపాటి వీరయ్య, దేశబోయిన హరీష్ యాదవ్, తడకమళ్ళ రవికుమార్, గోపగాని శ్రీనివాస్, పూర్ణ నాయక్, వెంకన్న తో పాటు ఆయా గ్రామాల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలపై వస్తున్న ఆరోపణలలో వాస్తవం లేదు

**కళాశాలపై వస్తున్న ఆరోపణలలో వాస్తవం లేదు**

**గ్రామీణ ప్రాంత విద్యార్థిను లకు విద్యా సంస్థ ద్వారా నాణ్యమైన విద్యను అందిస్తున్నాం**

**కళాశాలలో ఉన్నత ప్రమాణాలు పాటిస్తున్నాం**

**ఉమ్మడి జిల్లాలోని మొట్టమొదటి మహిళా ఇంజనీరింగ్ కళాశాల గా గుర్తింపు**

**అందరి సహకారంతో కళాశాల లో విద్యాభివృద్ధికి కృషి.... కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ**



కోదాడ టౌన్ మే 5 (ప్రజా జ్యోతి) : కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలపై ఇటీవల వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని ఆ కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అన్నారు. ఆదివారం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కళాశాల స్థాపించిన నాటి నుండి నేటి వరకు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా ఉన్నత ప్రమాణాలతో కూడిన నాణ్యమైన సాంకేతిక విద్యను అందిస్తున్నామన్నారు. కళాశాల ఆవిర్భావం నాటినుండి నేటి వరకు వేలాది మంది విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదిగారు అన్నారు . విద్యా ప్రమాణాల్లో లోటుపాట్లు ఉంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం తప్పకుండా ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి ఏడాది ఇంజనీరింగ్. కోర్స్ ల ప్రవేశాల సమయంలో కళాశాలపై పనిగట్టుకుని చేస్తున్న దుష్ప్రచారాలను ఆయన ఖండించారు. వ్యక్తిగత కారణాలతో విద్యాసంస్థ పై దుష్ప్రచారం చేసి విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడ వద్దని విజ్ఞప్తి చేశారు. తల్లిదండ్రులు వాస్తవాలను గ్రహించాలని కోరారు. గ్రామీణ ప్రాంత పేద,మధ్యతరగతి విద్యార్థిను లకు న్యాయమైన విద్యను అందించటమే విద్యాసంస్థ లక్ష్యం అన్నారు. విద్యాసంస్థను ఆదరించి విద్యాభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. తన నుండి నష్టపోయినా అని భావించిన వ్యక్తులు ఎవరైనా ఉంటే వారితో మాట్లాడటానికి సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు.

# ఉరుపులు, మెరుపులు, ఈదురు గాలులతో భారీ వర్షం



నాంపల్లి,మే,05(ప్రజాజ్యోతి):నల్లగొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం 6 గంటల సమయంలో ఉరుములు మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. ఈదురుగాళ్లకు మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్లో,పలు గ్రామాలలో ఈదురుగాళ్లు, వర్షం తాకిడికి చెట్లు నేలమట్టమయ్యాయి. ఇంటి పై కప్పులు, గోడలు కూలిపోయాయి.ఈదురుగాళ్లకు కరెంటు వైర్లు తెగి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. ఒకపక్క వాతావరణం ఉన్నట్టుండి ఒక్కసారిగా చల్లబడింది. నిన్న మొన్న ఉష్ణోగ్రతలతో అల్లాడిని జనం ఒక్కసారిగా వాతావరణం చల్లబడంతో ఊపిరి తీసుకుంటున్నారు.

# నల్లగొండ పార్లమెంటు అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డినిభారీ మెజార్టీతో గెలిపిద్దాం



పెద్దవూర మే 5 (ప్రజా జ్యోతి) మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దుబ్బాక రామచంద్రయ్య మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ నలగొండ పార్లమెంటు అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు, పెద్దవూర మండలంలోని సిరసనగండ్ల గ్రామపంచాయతీలో ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ పెద్దవూర మండల కమిటీ నాయకులు అధ్యక్షులు ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పెద్దవూర మండల కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య, దోరేపల్లి మల్లయ్య, లచ్చిరెడ్డి, దోరేపల్లి వెంకన్న, తుడుము వెంకన్న, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గాలి వాన బీభత్సం

**వసుధ రైస్ మిల్లులో లేచిపోయిన రేకులు.**

**తడిసిన మిషనరీ,ధాన్యం బస్తాలు.**

**ఆరు లక్షల మేరకు ఆస్తి నష్టం.**

నాగారం మే05 ప్రజా జ్యోతి: గాలి వాన సృష్టించిన బీభత్సానికి ఆదివారం నాగారం మండల పరిధిలోని సూర్యాపేట-జనగామ జాతీయ రహదారి -365బి పక్కన ఉన్న వసుధా పారాబైల్ రైస్ మిల్లులో గాలివాన తాకిడికి మిల్లు పైకప్పు రేకులు లేచిపోయి మిషనరీ తడవడంతో దాదాపు ఆరు లక్షల మేరకు ఆస్తి నష్టం జరిగిందని మిల్లు యజమాని తెలిపారు.ఐకెపి కేంద్రాల వద్ద కొనుగోలు చేసి నిల్వచేసిన దాన్యంలో దాదాపుగా 1500 బస్తాలు తడిసి ముద్దయినట్లుగా తెలిపారు.ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి తమను ఆదుకోవాలని ఆయన కోరారు.



# భక్తాలపురంలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



పెన్ పహాడ్ ప్రతినిధి మే 5 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని భక్తాలపురం గ్రామంలో ఎంపీపీ నెమ్మది బిక్షం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు రెండు లక్షల రుణమాఫీ, పంటలకు బోనస్ 500 ఇస్తామంటూ మాయ మాటలతో అధికారంలో కి వచ్చిన కాంగ్రెస్ నాలుగు నెలల్లోనే కర్షకుల ఉసురు పోసుకుందని వారిని వేదనకు గురిచేస్తుందని బారాస నాయకులు పెన్ పహాడ్ ఎంపీపీ నెమ్మది బిక్షం ధ్వజమెత్తారు. ఆదివారం భక్తాలాపురం గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో నల్లగొండ లోక్ సభ నియోజకవర్గ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు సహకరించాలని అన్నారు. రైతుబంధు అడిగితే మొఖం చాటేసుకుంటున్నారని ఎన్నికల తరువాత బారాస ఉండదని మంత్రులు మాయ మాటలు చెబుతున్నారని వారి అహంకారపు మాటలకు ఓటుతో గుణపాఠం చెప్పాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. డిసెంబరు 9 తర్వాత 2 లక్షల రుణమాఫీ చేస్తామంటూ సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటను మరిచిపోయి ప్రజలను మోసం చేస్తూ గద్దేనెక్కారని ఎద్దేవ చేశారు. ఆసరా పెన్షన్లు పెంచుతామని మహిళలకు బ్యాంకు ఖాతాల ప్రతినెల 2500 జమ చేస్తామని నిరుద్యోగ భృతి కల్యాణ లక్ష్మి కింద తులం బంగారం ఇస్తామంటూ చెప్పి అన్ని వర్గాల ప్రజలను నిలువునా ముంచారని విమర్శించారు. పార్లమెంటు ఎన్నికల్లో బారాస అభ్యర్థిని గెలిపించడం కొరకు బీఆర్ఎస్ కార్యకర్తలు కంకణ బద్ధులై గెలుపు కొరకు పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దొంగరి యుగెంధర్, సింగిల్ విండో చైర్మన్ వెన్న సీతారామ్ రెడ్డి , మాజీ సర్పంచ్ బుస్స రామయ్య, సీనియర్ నాయకులు ,పొదిల నాగార్జున, ఎగ్గడి మురళి, మనోహర్,దాసరి శ్రీనివాస్,నీలాల సతీష్, జుట్టుకొండ గణేష్, గోపాల్ దాస్ నవదీప్,పోకల గురువయ్య, నెమ్మది అశోక్, గంధం నాగయ్య, కోల శ్రీను, రాజేందర్,గంగారపు శ్రీను,సోషల్ మీడియా రవి యాదవ్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



మునగాల ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి): మునగాల మండలం నేలమరి గ్రామంలో పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపును కాంక్షిస్తూ టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు తొగరు రమేష్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు పరచడంలో వెనకడుగు వేసిందని టిఆర్ఎస్ పార్టీని కాదని కాంగ్రెస్కు ఎందుకు ఓటు వేసాం రా బాబు అని ప్రజలు అనుకుంటున్నారని , అటు బిజెపి ప్రభుత్వం మోడీ ప్రజలను మోసం చేస్తున్నారని,ఇకనైనా ప్రజలు మేల్కొని రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి కారు గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించి తెలంగాణ రాష్ట్రంలోనే నల్లగొండ జిల్లా అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి అత్యధిక మెజార్టీ వచ్చేలా చూడాలని ఆయన అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల అధ్యక్షులు తొగర్ రమేష్ తో పాటు మండల పార్టీ ఉపాధ్యక్షులు నాగిరెడ్డి, సింగిల్విండో చైర్మన్లు కందిబండ సత్యనారాయణ ,తొగరు సీతారాములు, మాజీ జెడ్పిటిసి కోల ఉపేందర్ రావు, నేలమర్రి గ్రామ శాఖ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ నర్రా వెంకటరెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దామనూరి రమేష్ జన్మదినం సందర్భంగా

# ఆనాధ వృద్ధులకు అన్నదానం



నార్కట్ పల్లి మే 5( ప్రజా జ్యోతి): మండల పరిధిలోని వట్టిమర్తి గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ స్పెక్ట్రా దామనూరు రమేష్ జన్మదిన వేడుకలను నార్కట్ పల్లి మండల కేంద్రంలోని అనాధ వృద్ధాశ్రమంలో ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యం లో వృద్ధులకు అన్నదానం నిర్వహించడం జరిగింది. వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి దామనూరి రమేష్ కి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం వృద్ధులకు పండ్లు, మిఠాయి లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ మాట్లాడుతూ దామనూరు రమేష్ మంచి మనసున్న మానవతావాది స్నేహమనే మాటకు నిలువెత్తు నిదర్శనం అన్నారు. ఏదో చేయాలనే సంకల్పం గల సహృదయమని, సమాజ సేవకు నిత్యం సమయాన్ని వెచ్చించి ఆపదలో ఉన్నవారికి ఏదో చేయాలనే తపన కలిగి ఉన్నారని అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో సంస్థ సభ్యులు లెనిల్,శ్రీకాంత్, రాజు,రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ మెజారిటీతో రఘువీర్‌ను గెలిపించాలి

## యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్



హాలియా,మే5(ప్రజా జ్యోతి) : దేశంలోనే అత్యధిక మెజారిటీతో నల్లగొండ పార్లమెంట్ సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డిని గెలిపించాలని నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గౌని రాజా రమేష్ యాదవ్ అన్నారు. ఆదివారం హాలియా మున్సిపాలిటీ పరిధిలో నల్లగొండ జిల్లా ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కోసం రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే ధ్యేయంగా యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు బీవీ శ్రీనివాస్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 5 గ్యారెంటీ కార్డులను ఇంటింటికి చేర్చేందుకు ప్రచారం చేపట్టారు.



ప్రచార కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ తార్విక్ భాగ్యాన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లగొండ పార్లమెంట్ ఇంచార్జ్ కోర్ర రామ్ సింగ నాయక్ లతో కలిసి గడప గడపకు ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజెపి ప్రభుత్వం మతతత్వ రాజకీయాలు ప్రోత్సహిస్తూ మతాలు కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు.రాష్ట్రంలో ఏ విధంగా అయితే బీఆర్ఎస్ పార్టీని సాగనంపినామో కేంద్రంలోని మతతత్వ పార్టీ అయినా బీజెపిని పారద్రోలాలని కోరారు.కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జరిగే అభివృద్ధిని ఓటర్లకు వివరించారు.యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ కష్టపడి సైనికుడిలా పనిచేసి రఘువీర్ రెడ్డికి 5 లక్షల పై చిలుకు భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి,అజ్జు, అనుముల నిడమనూరు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నకిరేకంటి సైదులు,విజయ్ కుమార్ గౌడ్, రాజశేఖర్,శ్రీను,గోవర్ధన్,గోపి,జయ కృష్ణ,ప్రకాష్ రెడ్డి,ప్రవీణ్ పలువురు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అవకాశవాదులకు, మతోన్మాదులకు వ్యతిరేకంగా పోరాడేది ఎర్రజెండానే

**కుల మతాలను అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తున్న బూర్జువ పార్టీలు**
**పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి**
**సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి**



తుంగతుర్తి మే 5 (ప్రజా జ్యోతి) : అవకాశవాదులకు, మతోన్మాదులకు, కుల మతాలను అడ్డుపెట్టుకొని రాజకీయం చేసే బూర్జవ పార్టీల కు వ్యతిరేకంగా పోరాడేది ఎర్రజెండానే అని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో సిపిఎం పార్టీ అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడే సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ ను పార్లమెంటుకు పంపేందుకు ప్రజలను కోరారు. భువనగిరి గడ్డపైన సీపీఐ(ఎం) గెలిస్తే ప్రజల పక్షాన పార్లమెంటులో ప్రజా గొంతుకై కమ్యూనిస్టులు వినిపిస్తారని తెలిపారు.ప్రజా సమస్యలపై పోరాడే కమ్యూనిస్టులకే ఓటు అడిగే నైతిక హక్కు ఉంటుందన్నారు.దేశ భవిష్యత్తు ప్రజల భవిష్యత్తుకు ఈ ఎన్నికల్లో ప్రాముఖ్యత దాగి ఉన్నదని ప్రజలు ఓటును సద్వినియోగం చేసుకొని సిపిఎం పార్టీని గెలిపించాలని కోరారు.కమ్యూనిస్టు పార్టీ ఉన్నతమైన ఆశయాలతో వీర తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల ఆశయ సాధన కోసం పనిచేస్తుందన్నారు.అధిక ధరలు,నిరుద్యోగం,ఆర్థిక సంక్షోభం వల్ల పేద మధ్యతరగతి ప్రజలు తీవ్ర కష్టాలపాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎలక్ట్రోల్ బాండ్స్, పెద్ద నోట్ల రద్దు,రఫెల్ యుద్ధ విమానాల కొనుగోలులో బిజెపి అవినీతి చర్యలకు పాల్పడిందని అన్నారు.బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తూ బీద మధ్యతరగతి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు.నిత్యవసర వస్తువుల ధరల పెంపు,వ్యవసాయ సంక్షోభం వల్ల రైతాంగం చితికి పోయిందని అన్నారు.లక్షలాది మంది రైతులు మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ఆత్మహత్యలు చేసుకున్నారని,కార్మికులకు కనీస వేతనాలు పెంచకుండా పని గంటలు పెంచి భారాలు మోపిందని విమర్శించారు.దేశంలో పదేళ్ల పాలన కొనసాగించిన బిజెపికి ముగింపు పలకాలని కోరారు.భువనగిరి జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం,ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిరంతరం పాటుపడే జహంగీర్ ను గెలిపించాలని కోరారు..ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ధర్మానాయక్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్,పార్టీ సీనియర్ నాయకురాలు తాటి విజయమ్మ,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పల్లా సుదర్శన్, బాలబిందెల జానయ్య,మిట్టగడుపుల బాలయ్య,బాలె మల్లమ్మ,బాలె సావిత్ర, తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ మండల బూత్ అధ్యక్షుల, బూత్ కోఆర్డినేటర్స్ మరియు బిఎల్ఎ ల సమావేశం

దేవరకొండ, పీఏ పల్లి, మే 05(ప్రజా జ్యోతి ) భారతీయ జనతా పార్టీ బూత్ స్థాయి సమావేశాన్ని అంగడిపేట లోని సాయి మణికంఠ గార్డెన్స్ లో నిర్వహించడం జరిగింది.. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలు నాయక్ హాజరయ్యారు.. ఈ సందర్భంగా లాలు నాయక్ మాట్లాడుతూ నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గం నుండి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డినీ భారీ మెజారిటీతో గెలిపించాలని ఈనెల 6 వ తేదీన నల్లగొండలో నిర్వహించే బహిరంగ సభలో జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా పాల్గొంటారని ఇట్టి బహిరంగ సభను కార్యకర్తలు అందరూ విజయవంతం చేయాలని కోరారు..ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి వస్కుల సుధాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు వట్టేపు గోవర్ధన్ మండల అధ్యక్షులు మల్గిరెడ్డి వెంకటరెడ్డి, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు విజయ, మండల ప్రధాన కార్యదర్శులు వరికుప్పల శ్రీరామ్, పాండు నాయక్ మరియు బూత్ అధ్యక్షులు, బూత్ కో ఆర్డినేటర్స్ మరియు బి ఎల్ ఎ లు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి మండల సమావేశం ఏర్పాటు

దేవరకొండ మే 5 (ప్రజా జ్యోతి ) దేవరకొండ రూరల్ లో మండల సమావేశం భారతీయ జనతా పార్టీ నిర్వహించడం జరిగింది సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చిన్న వెంకట్ నారాయణ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, పాల్గొన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర కౌన్సిలింగ్ నెంబర్ చెన్ను వెంకట్ నారాయణరెడ్డి మాట్లాడుతు ప్రజలకు నరేంద్ర మోడీ అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ గడపగడపకు బిజెపి కార్యక్రమంలో ముందుకు వెళ్లాలని నల్లగొండ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి రెండు లక్షల మెజారిటీతో గెలుస్తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గుండాల అంజయ్య మండల అధ్యక్షులు పబ్బు సైదులు ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతాల వెంకటేష్ ప్రధాన కార్యదర్శి జల్ద భాస్కర్ మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి గీతారాణి బెల్దా మాధవి బూత్ అధ్యక్షులు కోఆర్డినేటర్లు బి ఎల్ ఎ టూ లు తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు



## ఎంపీ ఎన్నికల్లో బూర నర్సయ్య గౌడ్ గెలుపు ఖాయం

**జిల్లా అధికార ప్రతినిధి**

తుర్కపల్లి మండలం, మే 05 (ప్రజా జ్యోతి) : ఎంపీ ఎన్నికల్లో బూర నర్సయ్య గౌడ్ గెలుపు ఖాయమని యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్ యాదవ్ అన్నారు ఆదివారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ ప్రజల్లో మోడీ పై అభిమానం ఆదరణ రోజు కు పెరుగుతుందని, మోడీ బీజేపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు దేశ ప్రజలందరికీ చెరువయ్యాయని, అందులో ముఖ్యంగా ఉచిత రేషన్, ప్రతి ఇంటికి మరుగు దొడ్డి, గ్యాస్, నల్ల, ప్రతి బిడ్డకు వ్యాక్సిన్ ,సుకన్య సమృద్ధి యోజన పథకం , సురక్ష భీమా, మత్స్య సంపద, విశ్వకర్మ, ఎరువలపైన సబ్సిడీ, వరి కి మద్దతు, ధర కిసాన్ క్రెడిట్ కార్డు, రుణాల పై వడ్డీ రాయితీ ,సాగునీటి సదుపాయం నారి శక్తి క్రింద మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ ,గర్భిణీ మహిళలకు 26 రోజుల సెలవు, భారత ఆర్మీ లో మహిళలకు ప్రవేశం ,ముద్ర లోన్ ఆర్టికల్ 370 రద్దు ఆయుధాల ఎగుమతి , ఆయుష్మన్ భారత్ జన అవ్షాది కేంద్రాలు జాతీయ రహదారుల విస్తరణ, వందే భారత్ రైళ్లు, మెకిన్ ఇండియ రైతు ఉత్పత్తి సంగల ఏర్పాటు, అగ్రి ఇన్ఫ్ర పండ్ ఆదివాసీల ఉత్పత్తుల మార్కెటింగ్, స్కిల్ డెవలప్మెంట్, మైనార్టీ లకు టర్మ్ లోన్, విరసత్ స్కీమ్, మార్కెటింగ్ స్కీమ్, విధి వ్యాపారులకు స్వానిది స్కీమ్, పక్క ఇండ్ల నిర్మాణం ,మహిళా సమృద్ధి యోజన ,ఎస్సీ సబ్ ప్లాన్ స్టాండ్ ఆఫ్ ఇండియా వెంచర్ క్యాపిటల్ పండ్ వంటి పథకాలే కాకుండా అయోధ్య రామ మందిర నిర్మాణం,



దుభయ్ లో అతి పెద్ద స్వామి నారాయణ్ మందిరం గిరిజన ఆత్మ గౌరవం కు సంబంధించి 10 మ్యూజియంల ఏర్పాటు వంటివి దేశ ప్రజలలో మంచి గుర్తింపు ఆదరణ పొందాయని, ఇవే కాకుండా గతం లో డా బూర నర్సయ్య గౌడ్ గారు ఎంపీ గా ఉన్నప్పుడు భువనగిరి పార్లమెంటులో చేసిన అభివృద్ధి అందులో భువనగిరి పట్టణం లో పాస్ పోర్ట్ కేంద్రం, కేంద్రీయ విద్యాలయం, ఎం ఎం టీ సీ రైళ్లు ,జాతీయ రహదారుల అభివృద్ధి ,గ్రిన్ ఇండస్ట్రియల్ పార్క్, బీబీనగర్ ఏయిమ్స్ హాస్పిటల్, మాత శిశు వైద్యశాల, చిర్యాల పాలిటెక్నిక్ కాలేజీ ,రుసా డిగ్రీ కళాశాల కులవృత్తుల పెంబర్తి తాటి పరిశోధన వంటి అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సౌమ్యుడు ప్రజల మధ్య ఉండే నాయకుడు రాజకీయంగా నియోజక వర్గ అభివృద్ధి కొరకు అహర్నిశలు పనిచేసే వ్యక్తి గా ప్రజల్లో మంచి గుర్తింపు ఉందని గ్రామాల్లో పట్టణాల్లో బి సి వాదం బలంగా ఉందని దీనికి తోడు కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీల అభ్యర్థులు కొత్తవారు కావటం డా బూర నర్సయ్య గౌడ్ గారి గెలుపుకు కలసివచ్చే అంశాలు అని తెలియజేయటం జరిగింది.

## బీజేపీ కొండమల్లేపల్లి మండల బూత్ స్థాయి సమావేశం

**సైదిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి..**
**మన్నెం రంజిత్ యాదవ్**
**బిజెపి రాష్ట్ర నాయకులు**



కొండ మల్లేపల్లి మే 05 ప్రజాజ్యోతి: భారతీయ జనతా పార్టీ దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండల బూత్ అధ్యక్షుల, బూత్ కోఆర్డినేటర్స్ మరియు బిఎల్ఎ ల సమావేశం కొండమల్లేపల్లి మండలంలోని విష్ణు కాంప్లెక్స్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు మన్నెం రంజిత్ యాదవ్ హాజరయ్యారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గం నుండి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డినీ భారీ మెజారిటీతో గెలిపించాలని ,ఈనెల 6 వ తేదీన నల్లగొండలో నిర్వహించే బహిరంగ సభలో జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా పాల్గొంటారని ఇట్టి బహిరంగ సభను కార్యకర్తలు అందరూ విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కోఆర్డినేటర్ నక్క వెంకటేష్ ,మండల అధ్యక్షుడు బొడిగ సాంబశివ గౌడ్,ఉపాధ్యక్షుడు కుమ్మం యాదగిరి,జంగిడి మల్లేష్, పాక నాగేష్,వరికుప్పల వెంకటయ్య, అంజి నాయక్ ,నెల్లికంటి గోపి , చందు నాయక్ మరియు బూత్ అధ్యక్షులు, బూత్ కో ఆర్డినేటర్స్ మరియు బిఎల్ఎ యులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈదురు గాలుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వేపూరి తిరుపతమ్మ సుధీర్.**

నడిగూడెం, మే 5, ప్రజా జ్యోతి:: ఈదురుగాలుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వేపూరి తిరుపతమ్మ సుధీర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు వాతావరణం మార్పు వల్ల భారీ ఈదురు గాలులు వీస్తున్నాయని భారీ వృక్షాలను కింద ఉండకుండా సురక్షితమైన ప్రాంతాలలో ఉండాలని అత్యవసరమైతేనే బయటికి రావాలని సూచించారు రైతులు వరి కొయ్యలకు నిప్పు పెట్టవద్దని దాని ద్వారా పెద్ద గాలులకు నిప్పు గ్రామాల వైపుకు వచ్చి పెను ప్రమాదాలు వాటిల్లుతాయని ఆయన తెలిపారు ఏదైనా ప్రమాదం జరిగితే స్థానిక పోలీసులకు అధికారులకు ప్రజా ప్రతినిధులకు అధికారులకు సమాచారంప్రజలను సూచించారు



## ఇంటికి తాళం వేయకుండా ఆరు బయట నిద్ర రాత్రుల్లో ప్రమాదకరం

ఎస్సై యాదవేందర్ రెడ్డి



మోతె మే 5( ప్రజా జ్యోతి ): వేసవికాలం కావడం వల్ల ఉక్క పోత ఎక్కువగా ఉండడంతో చల్లగాలి కోసం ఆరు బయట మేడ మీద ఇంటికి తాళం వేయకుండా రాత్రి సమయంలో ఆదమరిచి నిద్రపోవడం వల్ల దొంగతనాలు జరిగే ప్రమాదం ఉందని మోతె ఎస్సై యాదవేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో అయన మాట్లాడుతూ..... మండలంలోని ప్రజలందరూ పోలీసులకు సహకరించి రాత్రి పగలు కూడా మీ వంటిపైన నగలు, నగదు జాగ్రత్త చేసుకోవాలని సూచించారు. ఎవరైనా యాత్రలకు శుభ కార్యాలకు వెళ్లేటప్పుడు ఇంట్లో ఉన్న వస్తువులన్నీ జాగ్రత్త చేసుకోవడమే కాకుండా తప్పనిసరిగా మీ గ్రామ సచివాలయంలో గాని పోలీస్ స్టేషన్కు ముందస్తు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.

ఇళ్లలో విలువైన ఆభరణాలు ఉంచరాదన్నారు. పిల్లల్ని జాగ్రత్తగా చూసుకోవాలని గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు సంచరించినట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు దేశంలో రాష్ట్రంలో ఎక్కువగా సైబర్ నేరాలు జరుగుతున్నాయని ప్రజలందరూ అపరిచిత వ్యక్తులు ఫోన్ చేస్తే ఓటిపి ఆధార్ కార్డు నెంబర్ ఎకౌంట్ నెంబర్ తదితర వివరాలు తెలియపరచవద్దని ఆయన సూచించారు ప్రజలందరికీ తనతో పాటు పోలీసులందరూ అన్నివేళలా అందుబాటులో ఉంటామన్నారు దొంగలు రకరకాల మోసాలతో దోచుకునే ప్రయత్నం చేస్తారని గ్రామాల్లోని ప్రజలు వారి బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ఈవీఎంల కమిషనింగ్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హరిచందన



మిర్యాలగూడ, మే 05,( ప్రజా జ్యోతి ):పార్లమెంటు ఎన్నికలలో భాగంగా నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో నిర్వహిస్తున్న ఈవీఎంల కమిషనింగ్ చేపట్టారు. ఇందులో భాగంగా ఆదివారం మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల సామాగ్రి పంపిణీ స్వీకరణ కేంద్రమైన పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈవీఎం, వివి పాట్ల కమిషనింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి హరిచందన దాసరి పరిశీలించారు.

ఈవీఎంల కమిషనింగ్ చేస్తున్న సందర్భంలో ఏదైనా సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయా అనే విషయాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మిర్యాలగూడ ఆర్డిఓ, ఏఆర్ఓ జి.శ్రీనివాసరావు,తహసిల్దార్లు హరిబాబు, సురేష్, జవహర్, డిప్యూటీ తహశీల్దార్ కల్పన తదితరులు ఉన్నారు.



# పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణా రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

ప్రజల కోసం కొట్లాడాలంటే ప్రశ్నించే గొంతును గెలిపించాలి. ....
ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతే ప్రభుత్వమేం పడిపోదు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేపిస్తాం....
బిజెపి వచ్చి పది సంవత్సరాల్లో ఎవరికి ఏం చేసింది.....
రాష్ట్రములో నీటి సమస్య, కరెంట్ సమస్యలు మొదలుపెట్టారు....
కాంగ్రెస్ మోసాలపైహాపార్లమెంట్ ఎన్నికల ఓటుతో దెబ్బ కొట్టాలి...
రైతులను గాలికి వదిలేసారు. వడ్లు కొంటలేరు....
పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగ్గిన బుద్ధి చెప్పాలి....
బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్....





దేవరకొండ, మే 05(ప్రజా జ్యోతి ) పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నల్గొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణా రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ కోరారు. ఆదివారం పిఏపల్లి మండలం అజ్మపురం గ్రామంలో పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో మాజి శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొని మాట్లాడుతు....ప్రజల కోసం కొట్లాడాలంటే ప్రశ్నించే గొంతును గెలిపించాలి అని ఆయన కోరారు.ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతే ప్రభుత్వమేం పడిపోదు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేపిస్తాం అని అన్నారు.ఆడపిల్లల పెళ్ళికి కెసిఆర్ కళ్యాణ లక్ష్మి ఇస్తే లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తా అన్న కాంగ్రెస్ ప్రజలను మోసం చేసింది అని తెలిపారు.బిజెపి వచ్చి పది సంవత్సరాల్లో ఎవరికి ఏం చేసింది. ప్రజల మీద అధిక ధరలు మోపి జిఎస్టి వేసి నడ్డి విరిచింది. పెట్రోల్ గ్యాస్ ధరలు పెంచి ప్రజలను ఆగం చేసింది అని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ నే శ్రీరామ రక్ష అని ఆయన అన్నారు.కెసిఆర్ తోనే రాష్ట్ర ప్రజలు, రైతులు సుభిక్షముగా ఉంటారు అని ఆయన తెలిపారు.పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పని చేయాలి పిలుపునిచ్చారు.నియోజకర్గంలో నేతలు పోయినంత మాత్రాన ప్రజలు బిఆర్ఎస్ పార్టీతోనే ఉన్నారు అని అన్నారు.గేట్లు ఎత్తిన అంటే... ఎత్తల్సింది పార్టీ గేట్లు కాదు... ప్రాజెక్టుల గేట్లు ఎత్తాలి అని తెలిపారు.రాష్ట్రములో నీటి సమస్య, కరెంట్ సమస్యలు మొదలుపెట్టారు అని అన్నారు.ఇస్తానన్న హామీలు వాయిదాలు వేసుకుంటూ వస్తున్నారు.వంద రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని... మాట తప్పారు.కాంగ్రెస్ మోసాలపైహా పార్లమెంట్ ఎన్నికల ఓటుతో దెబ్బ కొట్టాలి.కాంగ్రెస్ మోసాలపై ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలి ఆయన పిలపునిచ్చారు.ఇచ్చిన హామీలు అమలు కావాలంటే బిఆర్ఎస్ కు ఓటు వేయాలని ప్రజలకు చెప్పాలి.రైతులను గాలికి వదిలేసారు. వడ్లు కొంటలేరు.ఎన్నికల ముందు ఇపుడు ఇవ్వనోడు... తర్వాత ఇస్తాడా... ఆలోచించాలి అని కోరారు.నిరుద్యోగ యువతకు నెలకు నాలుగు వేలు ఇస్తానని తపించుకుంటున్నారు అని అన్నారు.విద్యార్థులకు యువ వికాసం పేరుతూ 5 లక్షల బ్యాంకు గ్యారంటీ కార్డు ఇస్తామని చెప్పి... ఇప్పటికి ఇవ్వలేదు ఆయన అన్నారు.కాలేజీకి వెళ్లే ప్రతీ గర్ల్స్ స్టూడెంట్స్ కి ఎలక్ట్రిక్ స్కూటీ ఇస్తామన్నారు... ఎటూ పోయింది స్కూటీ అని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెలుగురి వల్లపు రెడ్డి, రెటినేని ముత్యపు రావు,మాజి సర్పంచ్ రామకృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు గోవర్ధన్, బొద్దుపల్లి మహేందర్, శ్రీను, వెంకటయ్య, కిషన్, శంకర్, వెంకటేష్,తదితరుల ఉన్నారు.

## గాంధీనగర్ యువత ఆధ్వర్యంలో లక్ష విత్తనాల సేకరణ



వనజీవి రామయ్య స్ఫూర్తితో నడుం బిగించిన యువత
సమాజానికి స్ఫూర్తి నిస్తున్న కార్యక్రమం

మిర్యాలగూడ,మే 05, ( ప్రజా జ్యోతి ): నజీవి రామయ్య స్ఫూర్తితో మిర్యాలగూడ మండల కేంద్రంలోని గాంధీనగర్ కు చెందిన యువత ఆధ్వర్యంలో లక్ష విత్తనాలు సేకరణ కార్యక్రమం ఆదివారం ప్రారంభించారు. ఈ వేసవి కాలంలో సేకరించిన వివిధ మొక్కల విత్తనాలను వర్షాకాలం వివిధ ఖాళీ స్థలలో చల్లడం జరుగుతుందనీ తద్వారా మొక్కల స్థాయి పెరగడం, పచ్చదనం పెరగడం వల్ల వేసవిలో ఎండ తీవ్రత కొంతైనా తగ్గుతుందని అన్నారు.వాతావరణ కాలుష్యం నివారించబడుతుందని, మానవ మనుగడకు అవసరమైన ఆక్సిజన్ ఉత్పత్తి ఎందుకు అవకాశం ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని లేదంటే,ముందు ముందు ఉష్ణోగ్రతలు అంతకంతకూ పెరిగి ప్రపంచం ప్రమాదం అంచుకు చేరువ అయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అవిరెండ్ల.సందీప్ కుమార్, కే.సైదులు,దైద సాయినాథ్, ఉబ్బపల్లి రాజు, పవన్, కందిగంటి రమేష్ విష్ణు, రాజా తదితరులు పాల్గొన్నారు.

## బిఆరెస్ నుండి కాంగ్రెస్ లోకి చేరికలు



చౌటుప్పల్ మే 5 ( ప్రజా జ్యోతి ) చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామశాఖ అధ్యక్షుడు జక్క సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి సమక్షంలో ఆదివారం చౌటుప్పల్ లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి రాజ్ గోపాల్ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ సురుగు రాజమ్మ, గ్రామ శాఖ అధ్యక్షుడు జక్క సుధాకర్ రెడ్డి, పందుల నగేష్,సురుగు మల్లేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ మల్కాపురం నరసింహ, రసాల జంగయ్య, దాచేపల్లి మనోహర్ గుప్తా, బొమ్మ రాములు,, దోనూరు వెంకట్ రామ్ రెడ్డి,పన్నాల రాజురెడ్డి సూర్కంటి మోహన్ రెడ్డి,బొమ్మ మహేష్, చీమకండ్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను భారీ మెజార్టీ తో గెలిపించాలి

తుర్కపల్లి మండలం, మే 05 (ప్రజా జ్యోతి) : భువనగిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని తుర్కపల్లి మండలం బి ఆర్ ఎస్ నాయకుడు నల్ల బాల కృష్ణ అన్నారు అయన మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీకి మరొకసారి ఓటు వేసి తెలంగాణ ప్రజలు మోసపోయారు, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము వచ్చాక కళ్యాణి లక్ష్యం పోయే, రైతుబంధు పోయే, కరెంటు పోయే, సీఎం ఫండ్ రిలీఫ్ పోయే ఇవన్నీ మళ్లీ రావాలంటే అది కేవలం బిఆర్ఎస్ పార్టీ మాత్రమే సాధ్యం అందుకే బి ఆర్ ఎస్ పార్టీకి ఓటు వేసి క్యామ మల్లేష్ గారిని భారీ మెజార్టీ గెలిపించి పార్లమెంటుకు పంపిద్దాం అన్ని అన్నారు

# కంకర పరిచారు బిటి రోడ్డు వేయడం మార్చారు



నడిగూడెం, మే 5, ప్రజా జ్యోతి: నడిగూడెం మడలంలోని రత్నవరం గ్రామం నుండి మునగాల మండలం ఆకుపాముల వరకుగల 9 కి.మీ రహదారిని సంవత్సరం క్రితం పునర్నిర్మాణం కోసం తవ్వి మళ్లి నిర్మించకుండా వదిలేసారు. ప్రభుత్వ అధికారులుగానీ, కాంట్రాక్టర్ గానీ సంవత్సర కాలంగా ఈ రహదారి వైపు కన్నెత్తి చూసిందిలేదు. ఈ రహదారిపై ప్రధానంగా చాకిరాల, సిరిపురం, రత్నవరం, రామాపురం, ఇ.కె పేట, తెల్లబల్లి, కోదండరాంపురం గ్రామాల ప్రజలు కోదాడకు రాకపోకలు సాగిస్తుంటారు. రోడ్డుని తవ్విన కాంట్రాక్టర్ కంకర, డస్ట్ పరిచి తారు వేయకుండా వదిలేశాడు, దాంతో నిత్యం వాహనాల రాకపోకలతో దుమ్ములేచి వెనుకవెల్లే వాహనదారుల కళ్లలో దుమ్ముపడి ప్రయాణీకులు ఇబ్బందులు పడుతున్నారు. రాహదారిపై వున్న కంకరరాళ్ల వల్ల ద్విచక్ర వాహనాలు జారిపడి ప్రయాణీకులు గాయపడిన సంఘటనలు కోకొల్లలు. ఇంత జరుగుతున్నా ఆర్%డ%బి శాఖ అటువైపు తొంగిచూసిన పాపాన పోలేదు. ఆశాఖ ఎ.ఇ ని సంప్రదించినా సరైన సమాధానం చెప్పకపోవటం

అధికారుల పనితనానికి నిదర్శనం. స్టానికా ఎమ్మెల్యేకి సైతం వినతి పత్రం అందించి మూడు నెలలైనా ఇంతవరకు అతిగతి లేదని బాటసారులు పెదవి విరుస్తున్నారు. ఎన్నికల కోసం నవంబర్ నుంచి ఇప్పటి వరకు ఇదే రాహదారిపై మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి, పార్లమెంటు అభ్యర్ధి రఘువీర్రెడ్డి లాంటి నాయకులు తిరుగుతున్నా నాయకులుగాని, అధికారులు గానీ బాటసారుల, వాహనదారుల కష్టాలను, ఇబ్బందులను పట్టించుకోవడం లేదు. రాష్ట్ర స్తాయీ నాయకులు నిత్యం చూస్తున్నా, ప్రజాలు విన్నవించిన పట్టించుకోక పోవడంతో ఎవరికిచెప్పాలో తెలియక బాటసారులు, ఆటోదారులు, ద్విచక్ర వాహనదారులు మౌనం పాటిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారిని నిర్మిచాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## రేపు నిడమనూరులో కాంగ్రెస్ పార్టీ కార్నర్ మీటింగ్ విజయవంతం చేయాలి

నిడమానూరు,మే 05(ప్రజాజ్యోతి): నిడమనూరు మండల కేంద్రంలో మంగళవారం నిడమనూరు బస్టాండ్ సర్కిల్ లో నిర్వహించే కార్నర్ మీటింగ్ విజయవంతం చేయాలని నిడమనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిడమనూరు మండల కేంద్రంలో నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ప్రచార కార్యక్రమం,కార్నర్ మీటింగ్ లో భాగంగా ముఖ్య అతిథిగా భారీ నీటిపారుదల శాఖ మంత్రివర్యులు నల్లమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ సీఎల్పీ నాయకులు కుందూరు జానారెడ్డి,నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి హాజరైయ్యారు.అదేవిధంగా ప్రచారానికి జెడ్పీటిసి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,సర్పంచులు, ఎంపిటిసిలు,గ్రామ పార్టీ అధ్యక్షులు ,నిడమనూరు మండల కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ మహిళ కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి ఒక్కరు హాజరై కార్యక్రమాన్ని విజయ వంతం చేయగలరని నిడమనూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంకతి సత్యం,నిడమనూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింగ్ విజయ్ కుమార్ గౌడ్ లు కోరారు .

## కాంగ్రెస్ లో చేరిన టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్

సంస్థాన్ నారాయణపురం, మే 05, (ప్రజాజ్యోతి) : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మునుగోడు ఇంచార్జ్ జక్కలి ఐలయ్య యాదవ్ ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జక్కలి ఐలయ్య యాదవ్ కు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలో చేర్చుకున్నారు. జక్కలి ఐలయ్య యాదవ్ తో పాటు నియోజకవర్గంలోని పలువురు టిడిపి నేతలు కాంగ్రెస్ లో చేరారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యేగా పోటీ చేసిన ప్రతి సందర్భంలోనూ తెలుగుదేశం పార్టీ ఆయనకు మద్దతును ఇచ్చినట్లు ఐలయ్య యాదవ్ తెలిపారు.



## పిడుగుపాటుకు రెండు పశువులు మృతి

**కుప్పకూలిన కోళ్ల ఫారం**

**గాలివానకు రాలిన మామిడికాయలు**

సంస్థాన్ నారాయణపురం, మే 05, (ప్రజాజ్యోతి) : ఆదివారం సాయంత్రం కురిసిన గాలివానకు సంస్థ నారాయణపురం మండలంలో రైతులకు లక్షలాది రూపాయల నష్టం జరిగింది. మండలంలోని గుజ్జా గ్రామంలో పిడుగు పడి చాపల వెంకటేష్ అనే రైతుకు చెందిన రెండు పశువులు మృతి చెందాయి. సుమారు లక్ష 50 వేల విలువైన పశువులు మృతి చెందడంతో రైతులు దుక్క సాగరంలో మునిగిపోయారు. తీవ్రమైన గాలివాన రావడంతో మహమ్మదాబాద్ గ్రామపంచాయతీ పరిధిలోని దుబ్బ గ్రామంలో మల్లేపల్లి లక్ష్మారెడ్డికి చెందిన కోళ్ల ఫారం కుప్పకూలింది. సుమారు 15 లక్షల రూపాయల నష్టం జరిగినట్లుగా లక్ష్మారెడ్డి వివరిస్తున్నారు. వెంకంబావి తండాలో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. సంస్థ నారాయణపురం మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ దేశిడి నరేందర్ రెడ్డి కి చెందిన వ్యవసాయ బావి వద్ద రేకుల రూములు కూలిపోయాయి. మామిడి తోటలో కాయలన్నీ రాలిపోయాయి. మండల వ్యాప్తంగా గాలివానకు చెట్లు పూరి గుడిసెలు కూలిపోయాయి. కూరగాయల తోటలు, మామిడి తోటలు తీవ్రంగా నష్టపరిచాయి.



## ఎంపీ ఎన్నికలలో కాంగ్రెస్ సత్తా చాటాలి

**ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి**

**కాంగ్రెస్ పార్టీ కోదాడ మండల అధ్యక్షులు**

**తూమాటి వరప్రసాద్ రెడ్డి**

కోదాడ టౌన్ మే 5 (ప్రజా జ్యోతి): మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీరా రెడ్డి హస్తం గుర్తుపై ఓటు వేసి బీజేపీ కి ,బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని, కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని ఆ పార్టీ కోదాడ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున నల్లగొండ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రఘువీరారెడ్డి గెలుపును కాంక్షిస్తూ కోదాడ మండల వ్యాప్తంగా స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశాలలో భాగంగా శనివారం మండలంలోని గణపవరం, రామలక్ష్మి పురం, బిక్య తండా గ్రామాలలో ఏర్పాటు చేసిన సమావేశాలలో ఆయన పాల్గొని, ప్రతి కార్యకర్త నాయకుడు ఎంపీ అభ్యర్థి రఘువీరారెడ్డి గెలుపునకు కృషి చేయాలని కోరారు.భారీ మెజార్టీ వచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గ్యారెంటీ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ,మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి 200 కోట్లతో కోదాడలో చేసిన అభివృద్ధిని ప్రజలకు క్లుప్తంగా వివరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మందలపు కృష్ణకుమారి, ఎంపీపీ మల్లెల రాణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈర్ల సీతారాంరెడ్డి, అమర్ నాయిని వెంకటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రేపూరి వెంకటాచారి, సింగారెడ్డి సుమన్ రెడ్డి, ఇర్ల నారపరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు నాగప్రసాద్, ఇర్ల లక్ష్మారెడ్డి, బండి చిన్నకోటయ్య, జిట్ట అన్నపూర్ణ రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలి

**ఉట్కూరి వేమన్ రెడ్డి**

**కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు**

కొండ మల్లేపల్లి మే 05 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండల కేంద్రంలో సోమవారం రోజున నల్లగొండ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ప్రచార కార్యక్రమంలో భాగంగా ఉదయం 10:30 ని.లకు చిన్నఆడిసర్లపల్లి బై పాస్ రోడ్డునుండి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం కార్యకర్తలను,ఓటర్లను ఉద్దేశించిప్రసంగించనున్నారు. కావున మండల పరిధిలోని ముఖ్యనాయకులు, కార్యకర్తలు,ప్రజా ప్రతినిధులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కొండ మల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి పర్యటనను విజయవంతం చెయ్యాలి

**దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి**
**ఎంపీపీ –కొండమల్లేపల్లి**



కొండ మల్లేపల్లి మే 05 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండల పరిధిలో నేడు సోమవారం రోజు కొండమల్లేపల్లి చౌరస్తాలో ఉదయం 11గంటలకి జరిగే కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు ఉపసర్పంచ్ లు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ,పార్టీ అనుబంధ సంఘాల నాయకులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.